క్లుప్తంగా

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మొయినాబాద్: రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయాధికారి శారదా వెంకటేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023 మార్చిలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల సంవత్సరాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న నరేందర్

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కౌన్సిలర్ శాంతమ్మ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ఆర్టీసీ కాలనీలో భిక్షపతి ఇంటి నుంచి పరమేశ్వర్ కుమార్ ఇంటి వరకు మున్సిపాలిటీ నిధులు రూ.3లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు నరేందర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, గంగిరెడ్డి, సాయికృష్ణ, రమేష్, సుధీర్, శేఖర్, నవీన్‌కుమార్, అరుణ్‌కుమార్, విష్ణువర్ధన్, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దృష్టి లోపాలను ప్రాథమిక దశలో గుర్తిస్తే మేలు

మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య



కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న లావణ్య

కొత్తూరు: ప్రస్తుతం వయస్సుతో నిమిత్తం లేకుండా అందరిలో దృష్టి లోపాలు వెలుగుచూస్తున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. కంటి సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్సలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కంటివెలుగును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరాల్లో పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు ఇస్తున్నట్లు వివరించా రు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌యాదవ్, సోమ్లనాయక్, శ్రీను, గోపాల్, భాస్కర్, కౌన్సిలర్లు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటలో 'హంద్రీ' ఆపాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరిన బీజేపీ నేతలు



కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్: మలక్‌పేటలో హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపేలా చూడాలని షాద్‌నగర్ బీజేపీ నేతలు బుధవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. పార్టీ రాష్ట్ర నేత శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు సికింద్రాబాద్ రైల్ నిలయానికి వెళ్లి కేంద్ర మంత్రిని కలిశారు. వారు మాట్లాడుతూ.. ప్రతి రోజు మహబూబ్‌నగర్ నుంచి షాద్‌నగర్ మీదుగా హంద్రీ రైలు సికింద్రాబాద్‌కు వెళ్తుందని తెలిపారు. షాద్‌నగర్ నుంచి మలక్‌పేట్‌కు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు రాకపోకలు కొనసాగిస్తుంటారని పేర్కొన్నారు. హంద్రీ రైలు మలక్‌పేటలో ఆగకపోవడంతో షాద్‌నగర్ నుంచి రైలులో వెళ్తున్న ప్రయాణికులు ఎల్‌బీనగర్, అమీర్‌పేట, సీబీఎస్ ప్రాంతాలకు వెళ్లే వారు ఇబ్బందులు పడు తున్నారని చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌చారి, నాయకులు హతీరాం నాయక్, రాము ఉన్నారు.

చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సుశాంత్



చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బి. సుశాంత్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా బుధవారం యూత్ కాంగ్రెస్ స్టేట్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం సుశాంత్‌కు మండల పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

జెడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి



కోల్డ్‌స్టోరేజీని ప్రారంభిస్తున్న అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే

షాబాద్: రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సర్దార్‌నగర్‌లో రూ.2.50 కోట్లతో నిర్మించిన కోల్డ్‌స్టోరేజీ, దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే కాలె యాదయ్య, డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు పండించిన ధాన్యం పాడవ్వకుండా ఉండేలా రూ.కోట్ల ఖర్చు చేసి కోల్డ్‌స్టోరేజీలు నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. వర్క్‌షాపు నిర్వహించి పంటలను కోల్డ్‌స్టోరేజీలో నిల్వ ఉంచేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పంటల సాగులో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. చెరువులు నింపుతూ, ఆయకట్టు పెంచడంతో రైతులు పంటలు సమృద్ధిగా పండించుకునేలా ప్రభు త్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే కాలె యా దయ్య మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి సీఎం పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. 70 ఏండ్ల కాలంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి మంచి కార్యక్రమాలు అమలు చేయలేదన్నారు. డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ...సహకార సంఘం అభివృద్ధికి ప్రభు త్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. షాబాద్ మండలానికి ఇప్పటివరకు రూ.40కోట్లు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో హైద రాబాద్ సీఈఓ శ్రీనివాస్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్ రావు, సహకార సంఘం చైర్మన్ శేఖర్‌రెడ్డి, వైస్ మద్దూరు మల్లేష్, ఎంపీడీఓ అనురాధ, సర్పంచ్ స్వరూప, ఎంపీటీసీ వనిత, ఉపసర్పంచ్ ఇందిర, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ శివకుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

సాగునీటి రంగానికి పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు సాగునీటి అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని కింగ్ ప్యాలెస్‌లో సాగునీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త ప్రాజెక్టులు, సమగ్ర నీటి ప్రణాళికలతో ఆయకట్టు బాగా పెరిగిందని చెప్పారు. సమైక్య పాలనలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను సీఎం కేసీఆర్ త్వరితగతిన పూర్తి చేశారని వివరించారు. ×పాలమూరు ఎత్తిపోతల పథకం౯ అతిత్వరలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా లక్ష్మీదే విపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి షాద్‌నగర్‌ను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. గోదావరి జలాలను లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానం చేసేందుకు సీఎం దృష్టి సారించారని అన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసి నా చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని అన్నా రు. పంటలు బాగా పండుతున్నాయని చెప్పా రు. సమావేశంలో ప్రత్యేక అధికారి వెంకట్, జెడ్పీ వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత, జెడ్పీటీసీలు వెంకట్ రాంరెడ్డి, శ్రీలత, విశాల, ఎంపీపీలు ఖాజా ఇద్రీస్, ప్రియాంక, మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఎంఎస్ నట్‌రాజన్, వంకాయల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని పట్టణంలోని గంజ్ ఆవరణలోని గణపతి దేవాలయంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ నేత మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భక్తి భావం పెంపొందించుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గోపాల్, నాయకులు ఎంసాని శ్రీనివాస్, ప్రకాష్, కృష్ణయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్,



పూజల్లో పాల్గొన్న నరేందర్, భక్తులు

ఆలయ ట్రస్టు సభ్యులు శంకర్‌లాల్ లాహోటీ, భగవాన్‌దాస్, గజానంద్, చగన్ మలానీ, కీర్తిశ్యాం, రాజేష్, సాయిమిత్ర అసోసియేషన్ సభ్యులు సురేందర్, జాన్‌వెస్లీ, శ్రీశైలం, కుమార్, బాలు, అర్చకుడు వికాస్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి గంట బహూకరణ

షాద్‌నగర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు, న్యాయవాది చెంది మహేందర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయానికి బుధవారం సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు చెందిమహేందర్‌రెడ్డి భారీ గంటను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలంటే పూరాతన దేవాలయాలను కాపాడుకోవాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, బచ్చిరెడ్డి, కృష్ణయ్య, రామకృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పొజిషన్ కోసం పాదయాత్ర

కేశంపేట: తన భూమికి పొజిషన్ చూయించాలని మండలంలోని కాకునూర్‌కు చెందిన ఎర్ర వెంకటమ్మ బుధవారం ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. తన 20గుంటల భూమికి పొజిషన్ కోసం అనేక సార్లు రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న న్యాయం జరగలేదని ఆరోపించారు. సావిత్రిబాయిపూలే మహిళ సంఘం, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, అంబేడ్కర్ ప్రజా సంఘాలు, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులతో కలసి ఆమె పాదయాత్రను చేపట్టారు. కార్యక్రమంలో సరోజన, లక్ష్మయ్య, మల్లేశం, క్రాంతికిరణ్, రాజు, చక్రవర్తి, గోవిందు, లక్ష్మయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయానికి పాదయాత్ర చేస్తున్న వెంకటమ్మ, తదితరులు

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్

కొందుర్గు: వడదెబ్బకు గురై మండలంలోని వెంకిర్యాలకు చెందిన పెంటమ్మ మృతి చెందిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధి పనులు చేపట్టే ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు లేక పోవడంతో పెంటమ్మ మృతి చెందిందని ఆరోపించారు. ఇందుకు ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెంటమ్మ వంటి సంఘటన పునారావృతం కాకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం పెంటమ్మ కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు వజ్రమ్మ నాయకులు గోవర్ధన్‌గౌడ్, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి సాయం చేస్తున్న శంకర్

మెగా లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

సీఐ గురువయ్యగౌడ్



సీఐ గురువయ్యగౌడ్

షాబాద్: మెగాలోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ గురువయ్యగౌడ్ పేర్కొన్నారు. బుధవారం షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన రోడ్డు ప్రమాదాలు, చిన్న, చిన్న తగాదాలు, రాజీకి వీలయ్యే కేసులను చేవెళ్ల కోర్టులో ఇరువర్గాల వారు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలి

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి

కొందుర్గు: బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి ఆరోపించారు. భూ సమస్యలు పరిష్కరించాలని బుధవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ధరణిని ఎత్తివేస్తామన్న కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపుతామన్న కేసీఆర్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో దరిద్రమైన ధరణి చట్టాన్ని తీసుకొచ్చి పేదవారి జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని వాపోయారు. ధరణిలోని లోపాలను సరి చేయకుండా ధరణిపై మాట్లాడిన వారిని దరిద్రులని సంబోధిస్తూ ప్రతిపక్షాలను విమర్శించడం సరికాదని విమర్శించారు. ధరణిలో ఏ మార్పులు చేయాలనే విషయమై జిల్లా కలెక్టర్‌కు అధికారాలు ఇవ్వడంతో భూ సమస్యలు ఎదురవుతున్నాయని, తహసీల్దార్ కార్యాలయానికి పూర్తి బాధ్యతలను అప్పగిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లోని లోపాలను సరి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వజ్రమ్మ, నరేందర్, పహిల్వాన్, రవి, నర్సింహ్మా, హమీద్, రామస్వామి, మహిపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్, సురేందర్, రామయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు



విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న విజయ్‌కుమార్

బీజేపీ నాయకుడు విజయ్‌కుమార్

షాబాద్: క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడాపోటీలు ఎంతో ఉపయోగపడుతాయని బీజేపీ నాయకుడు వర్రీ తులసిరామ్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గత 10 రోజులుగా షాబాద్‌లో దివంగత నేత మాజీ పార్లమెంట్ సభ్యులు వర్రీ తులసిరామ్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కొమరబండ జట్టుకు రూ. 50 వేలు నగదు, మెమోంటో , రెండవ బహుమతి షాబాద్ జట్టుకు రూ.25 వేలు నగదు, మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆటలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. గ్రామాల మధ్య స్నేహ సంబంధాలను మెరుగు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, రాము, టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, బీజేపీ నాయకులు సురేష్, మహేశ్, రవిగౌడ్, శ్రీశైలం, గోవర్ధన్, స్వామి తదితరులున్నారు.

10 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి



క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న మధుసూదన్‌రెడ్డి తదితరులు

షాబాద్: ఈ నెల 10వ తేదీ నుంచి షాబాద్‌లో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ మినీ స్టేడియంలో క్రీడాపోటీల కోసం పార్టీ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. స్టేడియంలో క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ చెన్నయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, రవీందర్‌నాయక్ తదితరులున్నారు.

చెరువుల పండుగను విజయవంతం చేద్దాం

ఎంపీడీఓ బాల్‌రెడ్డి

నందిగామ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించనున్న చెరువుల పండుగను విజయవంతం చేయాలని ఎంపీడీఓ బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం నందిగామలోని అంబాపురం చెరువు, నర్సప్పగూడలోని అక్కమ్మ చెరువు, అప్పారెడ్డిగూడలోని అంచుకుంట చెరువులను తహసీల్దార్ రహ్మాన్ ఖాన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు కట్టలపై ఉన్న కట్ట మైసమ్మ దేవాలయాలకు బోనాలు ఊరేగించడంతో పాటు కట్టలపై సహపంక్తి భోజనాలు చేసేందుకు ఏర్పాట్లను పరిశీలించినట్లు ఎంపీడీఓ బాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, ఎంపీఓ గిరిరాజ్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



నందిగామ: ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ బాల్‌రెడ్డి, తహసీల్దార్ రహ్మాన్ ఖాన్ తదితరులు

చెరువు కట్టలపైనే భోజనాలు

శంకర్‌పల్లి: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించే చెరువుల పండుగ, సాంస్కృతిక హేల, కట్టలపై భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ వెంకయ్యగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ప్రొద్దటూరు, జనవాడలోని చెరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల పండుగ, సాంస్కృతిక హేల, కట్టలపై భోజనాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం గురువారం సాయంత్రం 6గంటలకు జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపు నిచ్చారు.

సీపీఐ సభను విజయవంతం చేయండి

చేవెళ్ల: సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 11వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించనున్న సీపీఐ ప్రజా గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. రామస్వామి, ఎం. ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణలు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం చలో కొత్తగూడెం వాల్‌పోస్టర్‌ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్రమోడీ అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 14 నుంచి మే 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మోడీ హటావో, దేశ్‌కి బచావో అనే కార్యక్రమం ఇంటింటికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, ఎం.డి మక్బుల్, శ్రీనివాస్, జంగయ్య, పాండు చారి, మంజుల, అనసూయ. స్వరూప, రమాదేవి, తదితరులు ఉన్నారు.




వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సీఎం ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి

సీపీఐ నియోజకవర్గ కో కన్వీనర్ శ్రీను

షాద్‌నగర్‌రూరల్: లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ నియోజకవర్గ కో కన్వీనర్ శ్రీను డిమాండ్ చేశారు. రిజర్వాయర్‌ను నిర్మించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 6వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో లక్ష్మీదేవిపల్లి నిర్మాణంపై సీఎం కేసీఆర్ మాట ఇచ్చి ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తామని చెప్పిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లిని నిర్మిస్తేనే ఓట్లు అడుగుతామని 2018లో చెప్పిన మాట నిజం కాదా అని విమర్శించారు. కార్యక్రమంలో నేతలు జంగయ్య, గోవింద్‌నాయక్, పవన్‌చౌహాన్, చంద్రబాబు, లింగంనాయక్, విఠల్‌యాదవ్, లక్ష్మయ్య, కిషన్‌నాయక్, విజయచారి, ఆకాశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న సీపీఐ నేత శ్రీను

కరిగిపోయిన 'రోహిణి'

కొందుర్గు: రోహిణి, మృగశిర కార్తెల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి వానాకాలం సీజన్ పంటలు సాగుకు అదును లభిస్తే ఆశించిన రీతిలో పంట దిగుబడులు వస్తాయని రైతన్నల నమ్మకం. ఇప్పటికే రోహిణి కార్తె పూర్తయ్యింది. గురువారం నుంచి మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. మృగశిర కార్తెలోనైనా వర్షాలు కురిస్తే విత్తనాలు నాటేందుకు అదును దొరుకుతుందేమోనని అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. రైతులు ఇప్పటికే దుక్కులు దున్ని, విత్తనాలు నాటేందుకు సిద్ధంగా ఉన్నారు. కాగా, గత రెండు రోజులుగా అక్కడక్కడ కురుస్తున్న వర్షాలకు రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో పత్తిపంట అధికంగా సాగుచేసే అవకాశం ఉంది. షాద్‌నగర్ డివిజన్‌లోని ఫరూఖ్‌నగర్, జిల్లేడ్ చౌదరిగూడ, కేశంపేట, కొందుర్గు, కొత్తూర్, నందిగామ, తలకొండపల్లి మండలాల్లో ప్రధానంగా వరి, జొన్న, మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేస్తారు. దాదాపు 1.40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగుచేశారు.



కొందుర్గులో దుక్కి దున్నుతున్న రైతన్న

ఈ ఏడాది పత్తిసాగు పెరిగే అవకాశం..

గత ఏడాది ఆశించిన స్థాయిలో పత్తిపంట దిగుబడి వచ్చింది. పత్తిపంటకు చీడపీడల ఉధృతి పెరిగి, పురుగుల మందుల ఖర్చుపెరిగినప్పటికీ పత్తి ధర అధికంగా పలకడంతో రైతులు లాభాలు గడించారు. దీంతో పత్తిసాగు పెరిగే అవకాశం ఉందని రైతన్నలు అభిప్రాయపడుతున్నారు.

- నేటి నుంచి మృగశిర కార్తె ప్రారంభం
- వర్షాలు పడగానే పంటల సాగుకు రైతులు సన్నద్ధం

"పచ్చిరొట్ట విత్తనాలు ఉన్నాయి



ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి విత్తనాలు సబ్సిడీపై రావడం లేదు. రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి. విత్తనాలు కొనే సమయంలో విధిగా బిల్లులు తీసుకోవాలి. నాసిరకం విత్తనాలు కొని మోసపోవద్దు

– రాజారత్నం, ఏడీఏ, షాద్‌నగర్

పిచ్చికుక్క వీరవిహారం

ఏడుగురు చిన్నారులకు తీవ్ర గాయాలు

కొత్తూరు: మున్సిపల్ పరిధిలోని తిమ్మాపూర్‌లో బుధవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటున్న పలువురు చిన్నారులపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. ఈ ఘటనలో ఏడుగురు చిన్నారులు తీవ్రంగా గాయపడగా వారిని కుటుంబ సభ్యులు షాద్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. పిచ్చికుక్కను స్థానికులు కొట్టి చంపారు.



గాయపడిన చిన్నారి